సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 31, జనవరి 2024 పేజీలు - 8

# మహాత్మా గాంధీ వర్ధంతి



నల్లగొండ జిల్లా బ్యూరో

భారతదేశ స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకార్థం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంగా సందర్భంగా జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తూ జీవిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను గుర్తిస్తూ బావి తరాలకు తెలియజేయడం మన విధి అని అన్నారు. ప్రతి సంవత్సరము వారిని స్మరిస్తూ జనవరి నెల 30 వ తేదీన 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు విఠల్ రెడ్డి, లక్ష్మి నారాయణ, ఏఓ శ్రీనివాసులు, సిఐలు సూర్య నాయక్, శ్రీను, ఆర్ ఐలు సంతోష్, ఆర్.ఎస్. ఐలు కళ్యాణ్, రాజీవ్, నాగరాజు, శ్రావణి, మమత, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఉత్తమ్"డు అని మరోసారి నిరూపించిన మంత్రి ఉత్తమ్
8లో

# ఉనికిని కోల్పోతున్న సహకార సంఘాలు అసంతృప్తి చెందుతున్న రైతులు





చిలుకూరు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో రైతుల అవసరాలు తీర్చడం కోసం నిర్మాణం చేసుకున్న సహకార సంఘాలు రోజురోజుకు ఉనికి కోల్పోతున్నాయి. ఎంతో ఆశతో సహకార సంఘాలలో చేరిన రైతులు మాత్రం రోజురోజుకు అసంతృప్తి చెందుతున్నారు. మంగళవారం మండలంలోని మూడు సహకార సంఘాల పరిధిలో రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణం చేసుకున్న సహకార సంఘాల వలన గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతులకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటాయనే ఉద్దేశంతో నిర్మాణం చేసుకొని జిల్లా స్థాయిలో ప్రథమం స్థానంలో ఉన్న సహకార సంఘాలు నేడు దిగువ స్థాయికి చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క సహకార సంఘాలలో అర్హత కలిగిన రైతుల సభ్యత్వాల కంటే అర్హతలేని రైతుల సభ్యత్వాలు 1000 నుండి 1500 వరకు ఉంటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయిలో నిల్వ ఉంచిన ఎరువులను సంఘాలకు విక్ర యిస్తూ నూతన ఎరువులను ప్రైవేటు డీలర్లకు విక్రయిస్తున్నారు. నూతనంగా కేంద్ర ప్రభుత్వం యూరియ కట్టమైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ బొమ్మను ముద్రించి పంపిణీ చేసేవి నూతన ఎరువులుగా కొనసాగుతున్నాయి. వీటిని ప్రైవేటు డీలర్లకు పంపిస్తూ సహకార సంఘాలకు నిల్వ చేసిన యూరియా పంపించడం వలన అందులోదుమ్ము, మట్టి తో కూడిన నాణ్యతలేని నరేంద్ర మోడీ బొమ్మలేని యూరియాను సరఫరా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘాలలో యూరియా కట్ట 266 రూపాయలకు విక్రయిస్తుండగా ప్రైవేటు డీలర్లు మాత్రం 366 రూపాయలకు విక్రయిస్తున్నారని ఇలా ఒక కట్టపై దళారులు వంద రూపాయలు లాభంతో నాణ్యమైన యూరియాగా చలామణి అవుతున్నారని అన్నారు. రైతులు సంఘాలలో కొన్న యూరియా నాణ్యత లేక పంట పొలాలకు సరిగా పనిచేయక పోవడంతో సంఘాలు, రైతులు నష్టపోతున్నామని, దళారుల వద్ద ఉన్న యూరియా నాణ్యతతోపాటు పొలాలకు బాగా పని చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు కొన్ని సందర్భాలలో సహకార సంఘాలకు వెళ్లి యూరియా దుక్కి మందు ఎరుకులను అడగగా స్టాక్ లేదని సిబ్బంది చెప్తున్నారని, అదే ఎరువులను సహకార సంఘాలలో ఉన్న చైర్మన్, డైరెక్టర్లు వారి సన్నిహితులకు బంధువులకు విక్రయిస్తున్నట్లు రైతులు తెలిపారు. మండలంలోని ఎరువుల షాపుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ వివరణ ప్రకారం ఎరువుల షాపులు17, పురుగు మందుల షాపులు 29, ఇవే కాకుండా మండలంలో లైసెన్స్ లేని షాపులు కూడా 4 లేదా 5 నడుస్తున్నాయని విశ్వసనీయ సమాచారం.

## డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప ప్రాథమికోన్నత పాఠశాలలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ యాదాద్రి భువనగిరి జోన్ జాగృతి పోలీస్ కళా బృందం వారిచే సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ డయల్ 100,1930 లపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు బి. కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్యామల, ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, హనుమంతు, రవీందర్ రెడ్డి, భవాని, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సహాయం



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ః నేషనల్ ఐఎంఏ ఢిల్లీ పిలుపు మేరకు మంగళవారం కోవిడ్ సమయంలో సేవలందిస్తూ, కోవిడ్ వలన చనిపోయిన డాక్టర్ అభిషేక్ రాజు కుటుంబాన్ని, వారి పిల్లలను పరామర్శించి ఆయన ఫోటోకి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా నీలగిరి ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వైద్య పరంగా ఏదైనా అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించాలని కోరారు. అలాగే దేశవ్యాప్తంగా కోవిడ్ సమయంలో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, అనేక సేవలందించి, వారి ప్రాణాలను పణంగా పెట్టి కోవిడ్ తో బాధపడుతున్న పేషెంట్స్‌కు ప్రాణాలు పోశారు. కోవిడ్ సమయంలో మరణించిన మెడికల్ సిబ్బంది మొత్తానికి ఆత్మకు శాంతి కలగాలని అలాగే వాళ్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఏవి శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ. సిహెచ్. పుల్లారావు, నీలగిరి ఐఎంఏ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ పి వి ఎన్ మూర్తి, నీలగిరి ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్‌ల సమస్య పరిష్కారం కొరకు హామీ ఇచ్చిన

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ధన్యవాదములు



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః గత విద్యా సంవత్సరంలో హైకోర్టు అనుమతితో రాష్ట్ర వ్యాప్తంగా 1654 గెస్ట్ లెక్చరర్‌లు తమ విధులలో చేరడం జరిగింది. కాని యాదాద్రి భువనగిరి జిల్లా లో 39 మంది గెస్ట్ లెక్చరర్ లు ఉండగా కేవలం 24 మందికి మాత్రమే జీతాలు వస్తున్నాయి. మిగతా 15 మందికి గత 5 నెలలుగా జీతాలు లేక పని చేస్తున్నప్పటికీ అసలు వారి పేర్లే లిస్ట్‌లో లేవని బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ ఆర్జేడీ చెప్పడంతో ఆ 15 మంది గెస్ట్ లెక్చరర్ లు అయోమయంలో పడి గత నెల రోజులుగా బోర్డు చుట్టూ తిరిగినా ప్రయాజనం లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అతహర్ , ఇలియాస్ ను సంప్రదించగా తక్షణమే జిల్లా మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వద్దకు తీసుకొని వెళ్లి సమస్య వివరించగా తక్షణమే మంత్రి విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కి ఫోన్ చేసి సత్వరమే సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కారం కొరకు హామీ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కి, గెస్ట్ లెక్చరర్‌లు ధన్యవాదములు తెలిపారు.

# పోలంపల్లి సుధాకర్ గౌడ్‌కు ప్రైడ్ ఆఫ్ భారత్ నేషనల్ అవార్డు ప్రధానం

మునగాల,మేజర్‌న్యూస్:ఆకుపాముల వాసి బీసీ విద్యార్థి సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ,సమాజిక ఉద్యమకారుడు ,తెలంగాణ సోషల్ వర్కర్ పోలంపల్లి సుధాకర్ గౌడ్ కు ప్రైడ్ ఆఫ్ భారత్ నేషనల్ అవార్డు ను హైద్రాబాద్ లో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా,ఎన్జీవో ఫౌండర్‌మరియు ఛైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ అందజేసారు.సుధాకర్ గౌడ్ ప్రజా ప్రతినిధిగా విద్యార్థి సంఘం నాయకునిగా,సామాజిక కార్యకర్త గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఆయన సేవలను గుర్తించిన సంస్థ ఈ అవార్డు అందజేసి సత్కరించింది.ఈ సందర్భంగా సుధాకర్ ను స్థానిక నాయకులు,మిత్రులు బంధువులు అభినందించారు.

సూర్య



# నేడు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటన వివరాలు




దేవరకొండ, మేజర్‌న్యూస్ః దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ బుధవారం నియెజవర్గంలో పర్యటన వివరాలు వైదోనంపు కాసారం, తాటికోల్, సభావత్తండా కొమ్మేపల్లి, పడమటపల్లి, కమలాపురం గ్రామాల్లో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, అనంతరం సూర్యతండా, వాడిత్యతండా, గడియగౌరారం, ఉప్పరిపల్లి, రోటిగడ్డలలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయితీ భవన , ప్రహారీ పనులకు శంకుస్థాపన, తక్కలపల్లి లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తారని క్యాంపు కార్యాలయం తెలిపింది.

# ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతుంది. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో కుంకుమార్చన అభిషేకాలు నిర్వహించారు. ఆలయం ముందున్న శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న పుట్ట వద్ద పాలు, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ వేప చెట్టుకు ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది భక్తులు డప్పు చప్పుళ్ళ నడుమ బోనాలతో వచ్చి ఆలయ ప్రద క్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైనవి సమర్పించుకున్నారు. ఇదిలా ఉంటే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు



నాగారం, మేజర్‌న్యూస్ ః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు అని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన త ర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా కులాల వారీగా కులగణన నిర్వహిస్తామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రానున్న ఎన్నికల్లో బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యాదవ సంఘం జిల్లా కార్యదర్శి దాసరి లింగస్వామి యాదవ్ అన్నారు. అదే విధంగా బీసీ కులాల్లో గల యువతకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# పేదలకు ఆర్ధిఖ తోడ్పాటు అందించడమే క్రిబ్ కో సంస్థ లక్ష్యం

## మార్కెటింగ్ మేనేజర్ ఎం ముని రెడ్డి



నడిగూడేం,మేజర్‌న్యూస్:క్రిబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యం లో పేదలకు ఆదుకునేందుకు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ మార్కెంటింగ్ మేనేజర్ ఎం ముని రెడ్డి అన్నారు.మంగళవారం మండలం లోని బృందావనపురం లో నడిగూడేం పీఏసిఎస్ ఛైర్మన్ పుట్ట రమేష్ అధ్యక్షతన సంస్థ నిర్వహించిన కార్యక్రమం లో నిరుపేదలైన కాసాని లింగమ్మ,కామెళ్ళ ధనమ్మ ఖమ్మంపాటి ంవనికలకు కుట్టు మిషన్ లు అందజేసారు.శానిటేషన్ ప్రొగ్రామ్ లో భాగంగా గ్రామానికి చెత్త కుండీ లు అందజేసారు.ఈకార్యక్రమం లో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య,ఎంపిటీసీ గోళి సునీత వెంకటేశ్వర్లు,క్రిబ్ కో ఫీల్డ్ ఆఫీసర్‌పి నవీన్ కుమార్ రెడ్డి,డైరక్టర్ లు రైతులు పాల్గొన్నారు.

# టిఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మూడో సారి ఎన్నిక



నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండలం కాగిత రామచంద్రాపురం కు చెందిన బాణాల అబ్రహం టీఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శిగా మూడోసారి ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా అబ్రహం మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వం లో సూర్యాపేట జిల్లా సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.వర్గీకరణ సాధించే వరకు గ్రామ కమిటీ లను బలోపేతం చేస్తానన్నారు.ఈ సంధర్బంగా అబ్రహం ను జాతీయ ప్రధాన కార్యదర్శి చింతబాబు మాదిగ,జిల్లా కన్వీనర్ లక్ష్మణ్,మండల అధ్యక్షులు బండారు గుర్వయ్య ,యూత్ అధ్యక్షులు అబ్రహం ను అభినందించారు.

# అడవిదేవులపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః పీ ఆర్ టీ యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమక్షంలో అడవిదేవులపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షునిగా ఎస్. కె. మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టిమల్ల రమేష్, గౌరవ అధ్యక్షులుగా చింతమల్ల కల్పన, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇంజమూరి సైదులు, కోశాధికారిగా మడతపల్లి పవన్ కుమార్, మహిళా కార్యదర్శిగా నేనావత్ విజయలక్ష్మి, కార్యదర్శిగా కొండోజు కేదారేశ్వర చారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల అధికారి గా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రామ్ నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంకెన రామచంద్రారెడ్డి, బత్తిని భాస్కర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ధర్మా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం భిక్షపతి, కోశాధికారి అద్దంకి సునీల్, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు వడిత్య వెంకట్రామ్, చింతల వెంకటేశ్వర్లు పోలే వెంకటయ్య, కురువా నాయక్, తిరుపతి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దరావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల వ్యర్థాలతో రహదారి వెంట దుర్గంధం



నాగారం, మేజర్‌న్యూస్ః కోళ్ల వ్యర్థాల వల్ల ప్రధాన రహదారి వెంట దుర్గంధం వెలువడుతున్నట్లు పలువురు ప్రయాణీకులు, ప్రజలు వాపోతున్నారు. జనగాం–సూర్యాపేట ప్రధాన రహదారి వెంట ముఖ్యంగా బంగ్లా, విజయ్‌నగర్ మొద లుకొని డి.కొత్తపల్లి గ్రామం జనావాసాల వరకు నిత్యం రోడ్డు వెంట రాత్రి వేళల్లో కుప్పలు, తెప్పలుగా కోళ్ల వ్యర్థాలు వేయడంతో దుర్వాసనతో అక్కడి సమీప పొలాలకు పోయే ప్రజలు, అటుగా వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, సంబంధిత అధికారులు కోళ్ల వ్యర్థాలు వేసే వారిపై తగు చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలను నివారించాలని కోరుతున్నారు.

# పోలీసు అధికారుల పైన చర్యలు తీసుకోవాలి



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్ లో తెలంగాణ డీజీపీకి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పై దాడి ఘటనలో పక్షపాత ధోరణితో దురుసుగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకో వలసిందిగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన రిప్రెసెంటేషన్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గౌరవ సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపికా, గౌరవ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనమండలి సభ్యులు ఎల్ రమణ, మాజీ శాసనసభ్యులు భాస్కర రావు, శానంపూడి సైదిరెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మ్యాక్స్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ః మ్యాక్స్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని అడవిదేవులపల్లి గ్రామం పంచాయితీ లో నిర్వహించడం జరిగింది. డాక్టర్ మౌనిక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గంగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని, వైద్య శిబిరంలో అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగని హనుమంతు, కాంగ్రెస్ మండల నాయకులు బండి నాగేశ్వరరావు, కలకొండ హరీష్, మల్లికార్జున, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



## మహాత్మా గాంధీజీకి నివాళ్ళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్‌ః భారత జాతీ పిత మహాత్మా గాంధీజీ వర్దంతి సందర్బంగా భువనగిరి పట్టణంలోని గాంధీ పార్కులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహనికి భువనగరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్బంగా మాటలాడుతు శాంతికి అహింసకు పెట్టింది పేరు మహాత్మా గాంధీ అని,అయన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుడు అని అయన చూపిన మార్గంలో మనందరం నడవాలని అన్నారు. అయన అశయాలను రాబోయో తరాల వారికి చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,మాజి భువనగిరి మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,మాజీ భువనగిరి పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేశ్,ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్,ఎండి మజార్,నాగరాజు,పిట్టల బాలరాజు, మల్లేశ్, రవింధర్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## సీనియర్ న్యాయవాది ఆకుల అంజనేయులు ఆకాల మరణం



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభువనగిరి జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది,నోటరి మరియు గతంలో ప్రభుత్వ న్యాయవాదిగా పని చేసిన భువనగిరికి చెందిన ఆకుల అంజనేయులు మరణించారు. ఈ సందర్బంగా భువనగిరి న్యాయవాదులు అతని మరణం పట్ల వారి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచినారు. ఆకుల అంజనేయులు గత తెలంగాణ ఉద్యమములో చేరుకుగా పని చేసారని,భువనగిరి బార్ అసోసియోషన్ అధ్యక్షులుగా పని చేసారని అన్నారు. వారి సేవలు మరువలేని అని తెల్పారు.

## నూతన గ్రామ పంచాయితీ భవనంను ప్రారంబించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃమండల పరిదిలోని బండసోమవారం గ్రామములో నూతనంగా నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తన చేతుల మీదగా ఆవిష్కరించారు. అదేవిదంగా నూతన ఫంక్షన్ హల్‌ను కూడ ప్రారంబించారు. ఈ సందర్బంగా మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వంలోనే పల్లెలు అబివృద్ది చెందుతాయని అన్నారు. గత కాంగ్రేస్ ప్రభుత్వ హయంలో జరిగిన అబివృద్ది పనులే నేటికి కనబడుతున్నాయని,గత బీఆర్‌ఎస్ పాలనలో అబివృద్ది జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమములో బండసోమారం సర్పంచు పద్మకృష్ణగౌడ్,ఉప సర్పంచ్ యాట రమేష్,ఎంపిటిసి బొక్క కొండల్‌రెడ్డి,ఏర్రం నర్సయ్య,చెరుకురి గౌరయ్య,పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,మాజీ ఎంపిపి తోటకూరి వెంకటేశ్ యాదవ్,శ్రీనివాస్,కొండల్ పాల్గోన్నారు.




## ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగ వారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషే కం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంక రించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహిం చారు. ప్రధాన ఆల యంలో స్వయంభూలను కవచం మూర్తు లను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 20,09,970.

## సూర్య దినపత్రిక కృషి అభినందనీయం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం యాదగిరి గుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో కొండపైన వర్తక సంఘం ఆత్మీయ అభినందన సభలో విప్ మాట్లాడుతూ నిజ నిజాలను నిర్భయంగా వెలికి తీసేది సూర్య దినపత్రిక అని అన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారిదిగా బలహీన వర్గాలకు అండగా ప్రజల పరిష్కారం కోసం నిజాలను నిర్భయంగా వెలికి తీయడంలో సూర్య దినపత్రిక అండగా నిలిచిందన్నారు. సూర్య దినపత్రిక నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, భరత్ గౌడ్, కానుగు బాలరాజ్, ముక్కెర్ల మల్లేష్, రమేష్, రాజు, తడక వెంకటేష్, వీరయ్య, బిక్షపతి, హేమెందర్, కొండపైన వర్తక సంఘం పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీగారి వర్ధంతి సందర్భంగా యాదాద్రి లో గాంధీగారి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద మరియు గాంధీ నగర్ లోని గాంధీ విగ్రహనికి పూలమాల వేసి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న చీర శ్రీశైలం,యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ గారు,మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్,,కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్,, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్,సుడుగు జీవన్ రెడ్డి,బిట్టు హరీష్, ముడుంబయ్ గిరిధర్,సయ్యద్ సలీం,,శివరాత్రి దానయ్య గుండ్లపల్లి నరసింహ,గుండు నరసింహ గౌడ్,గుండ్లపల్లి కరన్ గౌడ్,, మచ్చ నరసింహ, కౌకుంట్ల బాల్రెడ్డి,ముక్కెర్ల వెంకటేష్ యాదవ్,ఎండి సలాం,గుండ్లపల్లి శ్రీరాం గౌడ్,గుడ్ల నరేష్,సీసా మనోహర్ గౌడ్, మనోజ్ గౌడ్, పాల్గొన్నారు.



## బీర్ల అయిలయ్యను సన్మానిస్తున్న వర్తక సంఘం నేతలు

### వర్తకుల సమస్యలు పరిష్కరిస్తా

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి కొండ పైన వర్తక సంఘం సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో విప్ అయిలయ్యకు అభినందన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాల పెంపు అంశం పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపైన వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్టలో పుస్తకం ఆవిష్కరిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కేసరి యూత్ క్లబ్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం పుస్తకాన్ని మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల భిక్షమయ్య గౌడ్ ఆవిష్కరించారు. చట్టాలపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని ఆయన. పిలుపునిచ్చారు. మాజీ వైస్ ఎంపీపీ కందుల మల్లేశం, దళిత సంఘం నేత సుంచు బాలయ్య పాల్గొన్నారు.



సూర్య



# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిదిలోని వడపర్తి గ్రామములో గ్రామ సర్పంచు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో సిసి కెమరాలను,ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను,అంగన్ వాడి సంటర్ సందర్శనను,గ్రామములోని మహత్మ గాంధీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.వీరి వెంట పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల సర్పంచుల కాలపరిమితి నేటితో పూర్తవుతున్నందున పెండింగ్ బిల్లులు చెల్లించడం తో పాటు, తక్షణం ఎన్నికలు జరిపించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధులు విడుదల చేస్తారని నమ్మకంతో గ్రామాలలో సర్పంచ్‌లు వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామ పంచాయితీల్లో రహదారులు, స్మశానవాటికలు, పల్లె పకృతి వనాలు, పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్లు, గ్రామ పంచాయితీ భవన నిర్మాణాలు, కొత్త సిబ్బంది నియామకం తదితర ఖర్చులు పెట్టినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం నిధుల విడుదలలో నిర్లక్ష్యం కారణంగా తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీ కట్టలేక సుమారు 28 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 14,15 ఫైనాన్స్ నిధులను కూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వకుండా పక్కదారి పట్టించారని ఆరోపించారు. సర్పంచ్‌ల పదవాకాలం పూర్తి అవుతున్నందున వెంటనే బకాయి బిల్లులు చెల్లించాలని కోరారు. ప్రజల చేత చేత ఎన్నుకోబడిన పాలక వర్గాల ను కొనసాగించవలసిన ఆవశ్యకత దృష్ట్యా, ప్రత్యేకాదికారుల పాలన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్దిలో ఉత్తమ్"డు అని మరోసారి నిరూపించిన మంత్రి ఉత్తమ్

## - ప్రజా ప్రభుత్వం మోడల్‌కాలనీ ఇండ్ల నిర్మాణం కోరకు 74 కోట్ల 80 లక్షలు మంజూరు.

## - పేదవాడి సొంతింటి కల రూపకర్త మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్,మేజర్ న్యూస్ : అభివృద్దిలో ఉత్తముడు అని మరోసారి నిరూపించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయాలని తపనతో హుజూర్‌నగర్ పట్టణంలో ఎంతో సుదీర్ఘకాలం నుండి ఇండ్లు లేని నిరు పేదలకు ఒకే దగ్గర పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించి రామస్వామి గట్టు వద్ద ఉన్న 2013సం॥లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాజీవ్ గృహ కల్పన పథకం ద్వారా 2160 మోడల్ కాలనీ సింగిల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారు.అనంతరం రాజకీయ సమీకణాల నేపద్యంలో మోడల్‌కాలనీ ఇండ్ల పనులు అసంపూర్తిగా మద్యలో నిలిచి పోయాయి.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అప్పటి టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది దీంతో ఇండ్లు లేని నిరుపేదలు ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చింది ఇకనైనా తమకు ఇండ్లు వస్తాయని ఆశతో ఉండడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం 30 కోట్లు మంజూరు చేసింది తప్ప అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. దీనితో ఇండ్లు లేని నిరుపేదల ఆశయం నేరవేరలేదు.ఇటివల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఉత్తమ్ పిలుపు మేరకు డిశంబర్ నెలలో స్వయంగా వచ్చి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను అధికారులతో పరిశీలించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నెల రోజుల్లో నిధులను మంజూరు చేస్తామని హమీ ఇచ్చారు.ఇచ్చిన హమీ మేరకు సోమవారం ప్రభుత్వం జిఓ నెం.44 ద్వారా అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయుటకు 74 కోట్ల 80 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ జివోను విడుదల చేసింది.దీంతో ఇల్లు లేని పేదవాడి సొంతింటి కళ నేరవేరడంతో వారి ఆనందానికి అవదులు లేవు.దీంతో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న మోడల్‌కాలనీ కోసం నిధులు మంజూరు చేయడం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత 10 సంవత్సరాల నుంచి శిధిలావస్థలో ఉన్న మోడల్ కాలనీ ఇండ్లను పూర్తి చేసి నిరుపేదలకు ఇవ్వనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధిక నిధులు విడుదల చేయడంతో మంగళవారం పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కు పాలభీషేకం చేశారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గ్రామ అభివృద్ధి

## సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్: కల్మల చెరువు గ్రామ పరిధిలోని గంగ నగర్ లో మంగళవారం గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోనే నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ నట్టే విజయ్, మాజీ జడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసీల యోహాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గుండ్ల సత్యనారాయణ రెడ్డి, ఆదిరెడ్డి, నట్టే జానకయ్య, యూత్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన మూలమలుపును పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెలే

## -శ్రీ బీర్ల ఐలయ్య



తుర్కపల్లి, మేజర్‌న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి ముల్కలపల్లి-సంగ్య తాండ మధ్య ఉన్న ప్రమాద కరమైన కెనాల్ మూలమలుపును ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య వెంటనే పరిష్కరించాలని తెలిపారు. నేషనల్ హైవే ఈఈ, ఆర్ అండ్ బీ ఈఈ, ట్రాఫిక్ ఏసీపీతో మాట్లాడి భారీ గేట్స్, స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. యువకుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# కుష్ఠ వ్యాది నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలి

## - హుజూర్‌నగర్ మండల వైద్యాధికారి డాక్టర్ సనా

హుజూర్‌నగర్,మేజర్ న్యూస్ : కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని హుజూర్‌నగర్ మండల వైద్య అధికారి డాక్టర్ సనా అన్నారు.గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం లింగగిరి జెడ్పిహెచ్‌యస్ హైస్కూల్ నందు విద్యార్దులకు కుష్టివ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్ఠ వ్యాది మైక్రో బాక్టీరియా లెప్రె ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి అని కుష్ఠ వ్యాధి వంశపార్యం కాదని చర్మంపై ఎర్రని గోధుమ రంగు స్పర్శ లేని మచ్చలు ఉన్న వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి నట్లయితే వెంటనే వ్యాధిని అరికట్టడంతో పాటు అంగవైకల్యాన్ని కూడా అరికట్ట వచ్చున్నారు.అలాగే కుష్ఠ వ్యాధి నిర్ధారణ మందులు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా పొందవచ్చు అన్నారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నూర్జహన్‌బేగం,పద్మ, హెచ్ఎం శ్రీనివాస్,ఇందిరాల రామకృష్ణ,అలివేలు మంగ,ఆశా కార్యకర్తలు స్వరూప, ముబారక్, పాల్గోన్నారు.

# కాంగ్రేస్ పార్టీలో చేరిన జిట్టా వేణుగోపాల్‌రెడ్డి



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్: కాంగ్రేస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ తిరిగి తన సొంత గూటి అయిన కాంగ్రేస్ పార్టీలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలొ కాంగ్రేస్ పార్టీ కండువ కప్పుకున్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రేస్ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,కైరంకొండ వెంకటేశ్,సలావుద్దీన్,భువనగిరి కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

# పేద కుటుంబాన్ని ఆదుకున్న పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్: "పోలిశేట్టి ఫౌండేషన్"ఆద్వర్యంలో అర్బన్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ మామ బల్బీర్ సింగ్ మరణించడంతో విషయంను తెలుసుకున్న అర్బన్ కాలనీ మాజీ మున్సిపాల్ కౌన్సిలర్ ,పోలిశేట్టి ఫౌండేషన్ అధినేత పోలిశేట్టి అనిల్ కుమార్ ఐదు వేల రుపాయాల అర్ధిక సహయంను అందించారు.ఈ సందర్భంగా అట్టి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలియపరిచినారు.ఈ కార్యక్రమములో కాలనీ పెద్దలు గంగాధర్,పత్తి రమేష్,బంటి,బబ్లు,బాలకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్



భువనగిరికలెక్టరేట్ మేజర్ న్యూస్: స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే ఆద్వర్యంలో 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర రావు,జిల్లా రెవిన్యూ అధికారి పద్మజరాణి,కలెక్టరేట్ సూపరిండెంట్ రాంమూర్తి,గిరిధర్,రామారావు తదితరులు పాల్గోన్నారు.